జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :09 పేజీలు 8 వెల : 5 బుధవారం 01 అక్టోబర్ 2025








సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం
సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం
ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు రండి
విశాఖ సదస్సులో ఆలచోనలు పంచుకుందాం
ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు
విజినరీ లీడర్ చంద్రబాబు అంటూ గోయల్ ప్రశంసలు

# వచ్చే జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం

న్యూఢిల్లీ: సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్దే ప్రధాన లక్ష్యం అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో 2026 జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. ఏపీ 15 శాతం ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పని చేస్తుంది.. అలాగే, భారతదేశంలో సరైన సమయంలో, సరైన రీతిలో, సరైన నాయకత్వం అందిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.. అన్నారు. ఏపీలో సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నవంబర్ 14, 15 రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రతినిధుల బృందం రావాలని ఆహ్వానించారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం లేదు.. సరికొత్త ఆలోచనలను పంచుకునేందుకు పెట్టుబడిదారి ప్రతినిధుల బృందాలు రావాలని పేర్కొన్నారు. ఇక, వ్యాపారం నాకు కొత్తేమీ కాదు.. విశాఖలో ఏడు సార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించడమే నా నిబద్ధత ఏమిటో స్పష్టమౌతోంది.. ప్రతి సారి దావోస్ లో జరిగే సదస్సుల్లో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

అయితే, ఈజీ ఆఫ్ బిజినెస్ విధానంలో ఏపీ అగ్రస్థానంలో కొనసాగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 లక్ష్యంగా ఏపీ సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే మా ధ్యేయం..
ఇక, ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన ఓడ రేవులు ఏపీలో అందుబాటులోకి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతో వేగంగా పారిశ్రామికీకరణ జరిగే అవకాశం దేశంలో ఉంది.. హైదరాబాద్ ఎంతో నివాసయోగ్యమైన నగరం.. అత్యంత అధిక తలసరి ఆదాయం ఉన్న నగరం హైదరాబాద్.. గతంలో హైదరాబాద్ ను అలా అభివృద్ధి చేసే అవకాశం నాకు లభించింది.. మరో నగరం అమరావతిని కూడా అభివృద్ధి చేసే అదృష్టం నాకు దొరికింది.. ఏపీలో పుష్కలంగా నదీ జలాల లభ్యత ఉందని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబు
నా పెద్దన్న.. సంస్కరణల ఆర్కిటెక్ట్ అని పేర్కొన్నారు. ఇక, ఐటీ రంగంలో చంద్రబాబు కృషి ప్రశంసనీయం.. ఈ రోజు దుర్గాష్టమి, చెడుపై మంచి విజయం సాధించిన రోజు అన్నారు. ఇక, విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 7వ సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించ బోతున్నారు.



# ఢిల్లీలో బిజీబిజీగా సీఎం చంద్రబాబు

**హోంమంత్రి అమిత్ షాతో భేటీ**

**పలు ప్రాజెక్టులపై ఇరు నేతల చర్చలు**

న్యూఢిల్లీ:కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరపున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం..
ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు.
అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ



**ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన**

**హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు**

హైదరాబాద్: సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో
ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో
డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.



# చేపలవేటలో అప్రమత్తంగా ఉండాలి

**శ్రీలంక నుంచి విడుదలైన మత్స్యకారులకు అచ్చన్న సూచన**



అమరావతి:చేపల వేట సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీలంక నావికా దళం విడుదల చేసిన ఏపీకి చెందిన నలుగురు మత్స్యకారులు మంగళవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు కలిశారు. తమ విడుదల కోసం ప్రభుత్వం చేసిన కృషి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీలంక నుంచి ఈ మత్స్యకారులు.. కాకినాడ స్వస్థలం చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి.. ఆనందం వ్యక్తం చేశారు. తమ విడుదలకు సహాయ సహకారాలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు.. ఈ ఏడాది ఆగస్టు మాసం ప్రారంభంలో వ్యాపార నిమిత్తం తమిళనాడులోని నాగపట్టణం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు.. శ్రీలంక ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో వారిని శ్రీలంక నావిక దళ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ అంశాన్ని మత్స్యకారుల కుటుంబ సభ్యులు.. రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నేత సానా సతీష్ ద్వారా వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు. సిఎం చంద్రబాబు వెంటనే రంగంలోకి దిగి.. న్యూఢిల్లీలోని ఏపీ రెసిడెన్స్ కమిషనర్ అర్జా శ్రీకాంత్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యూఢిల్లీలోని శ్రీలంక ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహించి.. వారిని విడుదల చేసేందుకు మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం వారు ఇటీవల న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆ తర్వాత వారి స్వస్థలం కాకినాడకు చేరుకున్నారు.
వారు ఇంటికి చేరుకోవడంతో.. ఆ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లువిరిసింది. దాంతో తమ విడుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మత్స్యకారులు పేరు పేరునా.



# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు


**సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు**

**డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం**

2వ

# సామాజిక న్యాయం పేరుతో జగన్ మోసం

**మంత్రి పార్థసారథి ఘాటు విమర్శలు**



అమరావతి:నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ ఆరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.

# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

**మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు వెల్లడి**



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే.

## చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు



లక్షా 61వేలకు చేరిన కిలో వెండి

హైదరాబాద్: 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్



వాషింగ్టన్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను
కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

## నార్సింగ్‌లో ఎఫ్‌టిఎల్ ఆక్రమించి నిర్మాణాలు



హైదరాబాద్::నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్‌ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు.ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. నగరంలోని వేలాది మంది ఈ మండపాలను దర్శించి పూజల్లో పాల్గొంటారు. ఈ ఏడాది దుర్గా పూజ సెప్టెంబర్ 28న ప్రారంభమైంది. అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ఈ వేడుకలు ముగుస్తాయి.

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్




హైదరాబాద్:: నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యం తోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

**ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు**
**తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య**

హైదరాబాద్: సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మేము మా ఇల్లుగా భావిస్తున్నాం అని జితేంద్ర పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు. తన కుటుంబానికి, సీనియర్ అధికారులు, స్నేహితులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జితేంద్ర చివరగా.. తెలంగాణ పోలీస్ అభివృద్ధి కొనసాగాలి. నిరంతర శిక్షణ, సాంకేతికత, మానవ సామర్థ్యాల వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలని అన్నారు.డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తన అనుభవంతో అద్భుతంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నానని అన్నారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమిలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, రాష్ట్ర పోలీసులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని కొనియాడారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేకమంది ప్రాణాలను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందని, సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేదించామని స్పష్టం చేశారు. మరణించిన తల్లిని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు.

# ఆదివాసీల అస్తిత్వ సమస్య




రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ధి కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్ళుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ
ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

## పత్తికొండలో విషాదం..మృత్యుశకటంలా మారిన లారీ

**పత్తికొండ నూర్: ( ఉదయం న్యూస్)**

**బియ్యం లారీ ఆటో ను వెనకనుంచి ఢీ కొనడం తో ఇద్దరు మహిళలు, చిన్నారి మృతి మెయిన్ రోడ్డు లో జరిగిన ప్రమాదం ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే...పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి క్రాంతి నాయుడు**

పత్తికొండ పట్టణంలో మంగళవారం సాయంత్రం బియ్యం లారీ వెనకనుంచి ఆగిన ఆటోను ఢీ కొనడంతో ఇద్దరు మహిళలు ,ఒక చిన్నారి మృతి చెందారు. తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి చెందిన సుమన్ భార్య భూమిక (36) ,కుమార్తె నిఖిత (3), పవన్ భార్య శిరీష(35) లు పండగ సరుకుల కోసం ముక్కెళ్ల నుండి పత్తికొండకు వెళ్లి అక్కడ బట్టలు, పండగ సరుకులు తీసుకుని ముక్కెళ్ల ఆటో స్టాండ్ లో ముక్కెళ్ల కు వెళ్లేందుకు వారు ఆటోలో కూర్చున్నారు. అయితే బియ్యం లారీ వెనకనుంచి ఆటో ను ఢీకొనడంతో ఆటో లో కూర్చున్న వారు మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసముద్రంలో మునిగి పోయారు. అలాగే గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

**మెయిన్ రోడ్డు లో జరిగిన ప్రమాదం ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే**

నేడు పత్తికొండ మెయిన్ రోడ్డు లో జరిగిన ప్రమాదం ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి క్రాంతి నాయుడు పేర్కొన్నారు పత్తికొండ మెయిన్ రోడ్డు వెడల్పు నిర్లక్ష్యం వలన ఆగని రోడ్డు ప్రమాదాలు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి క్రాంతి నాయుడు బోయ పేర్కొన్నారు పత్తికొండ మెయిన్ రోడ్డు లో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన సంఘటన తీవ్ర దిగ్ర్భాంతికి గురి చేసింది అని, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ తరుపున సంపూర్ణ సానుభూతి తెలియజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ నేడు పత్తికొండ మెయిన్ రోడ్డు గుత్తి వైపు వెళ్లే దారిలో సాయి బాబా గుడి దగ్గర జరిగిన ప్రమాదం ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే అని రోడ్డు వెడల్పు, మరమత్తులు మరవడం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయి అని నేడు జరిగిన దుర్ఘటనకు ప్రభుత్వం సంపూర్ణ బాధ్యత వహించి ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 50 యాభై లక్షలు పరిహారం వెంటనే ప్రకటించాలి అని కోరడం జరిగింది. ఇప్పటికైనా మొద్దు నిద్ర పోతున్న ప్రభుత్వం, గెలిచిన నాయకులు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించి ప్రజల ప్రాణాలు కోల్పోకుండా బాధ్యత వహించాలి అని తెలియజేశారు.

## రేకులకుంట ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకులకుంట ఎస్సీ కాలనీలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు ముగింపు పలుకుతూ నేడు అభివృద్ధి పనులు చేపట్టారు.మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు,బ్రహ్మంగారిమఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి గారి సూచనలతో,మండల నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి గారిమాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు గారి ఆధ్వర్యంలో,గ్రామంలో మరమ్మతులకు గురై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త ఎలక్ట్రిక్ స్తంభాలు, నూతన వైర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను బలోపేతం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు రాజరత్నం, మల్లేష్, డింపు, నరసయ్య, సహా పలువురు పాల్గొని సహకారం అందించారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తగ్గిన జీఎస్టీ ధరలపై అవగాహన సదస్సులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రజల సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ స్లాబులపై నాయకులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో మంగళవారం రోజున మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,గ్రామ టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుండమ్మయ్య,పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్ లు గ్రామంలో పర్యటించి ప్రజలు వినియోగించే వస్తువులపై తగ్గిన జిఎస్టి వివరాలను ప్రజలకు వివరించారు.ఏ ఏ వస్తువులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందో ప్రజలకు వారు వివరించారు.తగ్గిన జిఎస్టి ధరలు అక్టోబర్ 22 నుంచి అమలులోకి వచ్చాయని వారు ప్రజలకు వివరించారు.ప్రజలందరూ పూర్వపు ధరలు,తగ్గిన జీఎస్టీ ధరలను గమనించాలని వారు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీలర్ సుంకన్న,నాగార్జున,రాము,టిడిపి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పుట్టా...



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

సీఎం సహాయక నిధి కింద 29,45,000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మైదుకూరు నియోజవకవర్గాని కి చెందిన 22 బాధిత కుటుంబాలకు ప్రొద్దుటూరు క్యాంప్ ఆఫీస్ నందు మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు మంగళవారం ఉదయం అందజేశారు ఈ సందర్భంగా బాధితులందరూ ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి గారిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు**

## శ్రీ జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, సెప్టెంబర్, 30:**





దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున అలంపూర్ క్షేత్రంలో వెలసిన శ్రీ జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి, అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పట్టువస్త్రాలను సమర్పించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అమ్మవారిని,స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. తొలుత బాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు.. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం తో తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పించే ఆనవాయితీని పాటిస్తూ, జోగుళాంబా సమేత శ్రీబాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం జరిగిందన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు..స్వామి, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కలెక్టర్ వెంట దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ బి.సుధాకర్ రెడ్డి, అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ని దర్శించుకున్న బద్వేల్ ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం వైయస్సార్ సి నాయకులు రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు ఓ.ప్రభాకర్ రెడ్డి, ఎలిచెర్ల నాగ సుబ్బారెడ్డి నరసింహారెడ్డి బలరామిరెడ్డి, అంగంపల్లి ప్రభాకర్ రెడ్డి, బద్దెల శ్యాం సుందర్ రెడ్డి వీరికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు మరియు సుంకు సురేష్ బాబు, మరియు ఆర్య వైశ్య కమిటీ సభ్యులు.. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అమ్మవారి శాల నిర్వాహకులు అమ్మవారి దర్శనానికి విచ్చేసిన వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి తో పాటు ఇతర నాయకులందరినీ పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు అనంతరం ఆర్యవైశ్యులతో కలిసి వారు శాబంతి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు ఇతర వైసీపీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ఏపీపీ హెచ్ ఇడీఏ కొత్త కమిటీ ఎన్నికలు

**డాక్టర్ కె అంకిరెడ్డి అధ్యక్షుడిగా ఎంపిక**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సంఘం ఏపీపీ హెచ్ ఈడీఏ ఎన్నికలు శనివారం ఘనంగా జరిగాయి. స్టేట్ ఏపీపీ హెచ్ ఇ డి ఏ ఆదేశాల మేరకు, డిఎంహెచ్ఓ డా. ఆర్. వెంకట రమణ పర్యవేక్షణలో, రిటర్నింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయింది.ఉదయం 10 గంటల నుండి జరిగిన సాధారణ బాడీ సమావేశం అనంతరం, ఉదయం 11 గంటలకు ఎన్నికలు ప్రారంభమయ్యాయి. మొత్తం 82 మంది ఏపీపీహెచ్ఎస్సి డి ఎ సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించి ఎన్నికల్లో పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారి ఫలితాలను ప్రకటించగా, కొత్త బాడీ 2025%-%2027 సంవత్సరాల పదవీకాలానికి ఎంపికైంది.కొత్త కమిటీ సభ్యులు

ప్రెసిడెంట్ : డాక్టర్ కె. అంకిరెడ్డిజనరల్ సెక్రటరీ : డాక్టర్ ఎన్ చెన్నకేశవులు

ట్రెజరర్ : డాక్టర్. నేగల ఉసేని

ఇతర కమిటీ సభ్యులు వివరాలు...

అధ్యక్షుడు డాక్టర్ కే అంకిరెడ్డి మాట్లాడుతూ%ొ%నంద్యాల జిల్లా ఏపీపీహెచ్చసీడిఏఅధ్యక్షుడిగా ఎన్నిక కావడం నాకు గర్వకారణంగా ఉందని. నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్క సభ్యునికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ప్రభుత్వ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, వైద్య సిబ్బంది సంక్షేమం కోసం, అలాగే ప్రాథమిక ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడానికి ఈ కొత్త కమిటీ

కృషి చేస్తుంది. మా అసోసియేషన్ ఏకమై ఉంటే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించగలమనే నమ్మకం ఉంది” అని డాక్టర్ అంకిరెడ్డి అన్నారు.ఎన్నికల అనంతరం వైద్యులు పరస్పరం అభినందించుకొని, వైద్య సేవల బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని సంకల్పబద్ధత వ్యక్తం చేశారు.

## ఎక్స్రే మిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..



**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రజల సౌకర్యార్థం కొత్త ఎక్స్రే ప్రారంభించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. చిన్న సమర్థుడని భావించే చిన్నాకు పదవి ఇవ్వడం జరిగింది. ఆస్పత్రి మెయింటెన్స్ నాకు చాలా బాగా నచ్చిందని తెలిపారు. మన ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ హాస్పిటల్ కన్నా చాలా బాగుందని,అందుకు నాకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సంతృప్తి చెందారు.ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ యాపరాల చిన్న మరియు డాక్టర్ల పై ప్రశంసల జల్లు కురిపించాడు.

ప్రభుత్వ ఆస్పత్రికి చిన్న అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అయినప్పటి నుంచి అహర్నిశలు శ్రమించి ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించడం లో సఫలమయ్యారు.

చిన్న తన సొంత నిధులు వెచ్చించి ఆసుపత్రికి వచ్చే రోగులు కూర్చునేందుకు వీలుగా ఆరు సిమెంటు బెంచీలు వేయించడం జరిగింది.సిమెంట్ బెంచీలను చూసి ఎమ్మెల్యే చాలా బాగున్నాయి తెలిపారు.

అంతేకాకుండా తన మిత్రుడు పత్తి సుబ్బారావు సహకారంతో నాలుగు ఐరన్ కుర్చీలను ఆసుపత్రిలో వేయించడం జరిగింది. త్వరలో డయాలసిస్ సెంటర్,పోస్టుమార్టం,అవుట్ పోస్ట్ మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు కానున్నాయని తెలిపారు.

డి.ఎం.ఎఫ్.పందు

కింద %=౫% ప్లాంట్,జనరేటర్ ఆక్సిజన్ సెంటర్ దళిత మౌలిక వసతులు కూడా కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ యాపరాల చిన్న,పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర,ధనపల జగన్,కాలువ గురప్ప, కోన సుబ్బారావు,బండి అమర్నాథ్,తుపాకుల రమణ, డాక్టర్ల జోష్ణ రెడ్డి,కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ట్యాక్స్ ఆడిట్ గడువు పొడిగింపు:

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



హైకోర్టులు ఇచ్చిన తీర్పులు, అసెస్సీల విజ్ఞప్తులు, వృత్తి నిపుణుల కోరికల గురించి ఆలోచించిన కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఎట్టకేలకు ట్యాక్స్ ఆడిట్ల రిపోర్టు ఫైలింగ్ గడువు 30.9.2025 నుంచి 31.10.2025 వరకు పొడిగించారు. మొత్తం టాక్స్ ఆడిట్ల సంఖ్యలోంచి సుమారు 10% మంది మాత్రమే సెప్టెంబర్ 23 నాటికి రిపోర్టులు దాఖలు చేయగలిగారు. మిలిగిన వారు 90%సంఖ్యాపరంగా 34 లక్షలు మంది ఇంకా దాఖలు చేయాల్సి ఉంది.

# నంద్యాల ప్రభుత్వాసుపత్రి మరియు వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని హాస్పిటల్ ముందు ధర్నా

**అనంతరం రాష్ట్ర మైనారిటీ శాఖ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎన్ ఎండి ఫరూక్ కి వినతి పత్రం**

**మంత్రి ఫరూక్ సార్ చొరవతో ఈరోజు సాయంత్రం లోపు వేతనాలు వేస్తామన్న కాంట్రాక్టర్**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల పెండింగ్ మూడు నెలల పెండింగ్ విత్తనాలు ఇవ్వాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో హాస్పిటల్ ముందు ధర్నా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రసాదు లు పాల్గొని మాట్లాడుతూ శానిటేషన్ కాంట్రాక్టర్ అదిగో అప్పుడిస్తాం ఇదిగో ఎప్పుడు ఇస్తామని మూడు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ఈ వేతనాలు ఇవ్వమని అడుగుతుంటే బెదిరింపులకు దిగుతున్నారని అలాగే ఈ రోజుతో టెండర్ మారి కొత్త కాంట్రాక్టర్లు వచ్చారని టెండర్లు మారినందువల్ల వేతనాలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే మూడు నెలల నుండి ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామని తప్పుడు మాటలు చెప్పి మూడు నెలల కాలం గడిపారని రేపటి నుంచి కొత్త కాంట్రాక్టర్ వస్తే పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ నాటకాలు ఆడుతున్నాడని మూడు నెలల వేతనాలు ఇవ్వకుంటే ఏ రకంగా ఇంటీ బాడుగ లు కడతారు పిల్లల స్కూల్ ఫీజులు ఏ రకంగా కడతారు ఏ రకంగా తిండి తింటారు ఇక్కడున్నటువంటి సూపర్డెంట్ సమాధానం చెప్పాలని వారు అన్నారు

అనంతరం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ఎండి పార్క్ సార్ గారిని కలిసిన సందర్భంగా మంత్రివర్యులు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది అందుకు స్పందించిన కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి వెంటనే ఈరోజు సాయంత్రం లోపు ఒక నెల వేతనం వేస్తాను రెండు రోజులు ఆగి మరో రెండు వేతనాలు చేస్తామని చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గారికి కార్మికుల తరపున సిఐటియు తరపున ధన్యవాదాలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు ఫాతిమా చెన్నమ్మ, మహేష్, చెన్నయ్య, కిరణ్, వెంకటేశ్వరమ్మ సులోచన హరిప్రియ సునీత ఏ లక్ష్మీదేవి మంగమ్మ లీలావతి తోపాటు శానిటేషన్ కార్మికులందరూ పాల్గొన్నారు

# నూతన స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసిన విఆర్ లక్ష్మిరెడ్డి...

**కొలిమిగుండ్ల సెప్టెంబర్ 30 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో మంగళవారం నాడు నూతన స్మార్ట్ రైస్ కార్డులను టిడిపి నియోజకవర్గ కోకన్వీనర్ వీఆర్ .లక్ష్మీరెడ్డి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ రైస్ కార్డుల వలన రేషన్ షాపులలో నిత్యావసర సరుకులు తీసుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని టిడిపి నాయకుడు వీఆర్. లక్ష్మీరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్. లక్ష్మిరెడ్డి, వెంకట మల్లారెడ్డి, పెద్దిరెడ్డి, సర్పంచ్ శివశంకర్, ఉప సర్పంచ్ రామలక్ష్మన్న, ఎంపీటీసీ పెద్దన్న, పెద్ద ఓబులేసు, సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనం పై ఊరేగిన దేవదేవుడు

**తిరుమల, ఉదయం న్యూస్, సెప్టంబర్ 30:**



శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన మంగళవారం శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాస భక్తుల నృత్యాలతోను, భజన బృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా సూర్యప్రభ వాహనం పై స్వామి వారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి సూర్యప్రభ వాహన సేవలో టి. టి. డి చైర్మన్ బి ఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, టి. టి. డి పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## సీఎం వచ్చిన నీ ఇంటి తాళం ఇవ్వను వడ్డీ వ్యాపారస్తుడు హల్చల్..?

**తిరుపతి జిల్లా, కమలాపురం ఉదయం న్యూస్**



తిరుపతి జిల్లా కమలాపురంలో వడ్డీ వ్యాపారస్తుడు హల్చల్.
సీఎం చంద్రబాబు వచ్చిన నీ ఇంటి తాళాలు నీకు ఇవ్వను అంటు వృద్ధ మహిళా పై దాడి.20 రూపాయలు వడ్డీతో, వృద్ధ మహిళా ఇల్లు లాగేసుకొని వడ్డీ వ్యాపారస్తుడు హల్చల్.సీఎం కైన చెప్పుకో, పోలీసులకైన చెప్పుకో అంటు మహిళా పై దాడి.ఏకంగా ఈ ఘటన పై ఎమ్మెల్యే స్పందించిన కూడా పట్టించుకోని పరిస్థితి.ఆ వృద్ధ మహిళానీ చంపేస్తాం అంటు వడ్డీ వ్యాపారస్తుడు హల్చల్?ఆ వృద్ధ మహిళా ఇల్లు వారం రోజుల్లో లాగేసుకుంటాను అంటు ఆమె పై దాడి.
ఈ 20 రూపాయలు వడ్డీ వ్యాపారస్తుడు పై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించిన ఫలితం శూన్యం.
ఏకంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వచ్చిన ఇంటి తాళాలు ఇవ్వను అంటు వ్యాఖ్యలు వైరల్.

# శ్రీకాళహస్తీశ్వరాలయం లో ఆయుధ పూజ

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి సెప్టెంబర్ 30**



దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరా లయం లో దసరా ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) మంగళవారము సందర్భంగా దేవస్థానంలోని స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణమండపంలో వినాయక స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, దక్షిణామూర్తి, శనేశ్వర స్వామి, శ్రీ స్వామి అమ్మవార్ల కవచాల కు నిత్య దీపారాధన నిర్వహించే దీపాలు మండపంలో అలంకరించి శ్రీ స్వామి అమ్మవార్ల మరియు పరివార దేవతల కవచాలకు దేవస్థానం అభిషేకం గురుకుల్ శ్రీ సురేష్ గురుకుల్ శాస్త్రోత్రంగా ఆయుధ పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి దంపతులు, డిప్యూటీ ఈఓ కృష్ణారెడ్డి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, దేవస్థానం అభిషేక గురుకుల్ సురేష్ గురుకుల్, ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్,వీసంబంధం గురుకుల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ర్యాలీ

**బాపట్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 30 :**

బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా మంగళవారం బాపట్ల జిల్లా పార్టీ ఆఫీసు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్. ఈపూరి.గణేష్, బాపట్ల జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు వాసిమల్ల.వాసు, ఎస్సీ విభాగం రాష్ట్ర సెక్రటరీ మండే విజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజెర్ల నారాయణ రెడ్డి, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఒబేద్, బాపట్ల నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బడుగు ప్రకాశ్, బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, తదితర రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 వేలకు మించి నగదు తీసుకెళ్తున్నారా?



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి పోలీసులు, ఎక్సైజ్ అధికారులు తనిఖీలు ప్రారంభించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక వ్యక్తి రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే సరైన పత్రాలు చూపించాలి. లేదంటే నగదును సీజ్ చేస్తారు. తనిఖీల సమయంలో డాక్యుమెంట్స్ చూపలేకపోతే తర్వాత సమర్పించినా డబ్బును తిరిగిస్తారు. రూల్స్ పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# బ్రేకులు ఫెయిల్ అయ్యి బీభత్సం సృష్టించిన బియ్యం లోడు లారీ

**దిగువకు వెనక నుండి వచ్చి 3 ఆటోలపై దూసుకెల్లడంతో ఇద్దరు మహిళలు,ఒక చిన్నారి మృతి.**

**తుగ్గలి/పత్తికొండ: ఉదయం న్యూస్:**



పత్తికొండ నందు సాయిబాబా గుడి ద్వారం ఎదురుగా బియ్యం లోడుతో వెళ్తున్న లారీ బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో వెనుకకు వచ్చి బీభత్సం సృష్టించింది.మంగళవారం సాయంత్రం బియ్యం లారీ వెనకనుంచి ఆగిన మూడు ఆటోలపై దూసుకురావడంతో ఇద్దరు మహిళలు,ఒక చిన్నారి మృతి చెందారు. తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి చెందిన సుమన్ భార్య భూమిక (36),కుమార్తె నిఖిత (3),పవన్ భార్య శిరీష(35) లు పండగ సరుకుల కోసం ముక్కెళ్ల నుండి పత్తికొండకు వెళ్లి అక్కడ బట్టలు,పండగ సరుకులు తీసుకుని ముక్కెళ్ల ఆటో స్టాండ్ లో ముక్కెళ్ల కు వెళ్లేందుకు వారు ఆటోలో కూర్చున్నారు.అదే సమయంలో బియ్యం లారీ వెనక నుంచి వచ్చి ఆటో ను బలంగా ఢీకొనింది.వెంటనే చుట్టూ ఉన్న ప్రజలు హుటాహుటిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోవడంతో ముక్కెళ్ల గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని శరన్నవరాత్ర మహోత్సవాల సందర్భంగా మంగళవారం బద్వేల్ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దర్శించుకున్నారు . వీరికి మఠం యాజమాన్యం ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి నాయకులు కరెంట్ రమణారెడ్డి ఎల్లి చర్ల నాగ సుబ్బారెడ్డి ఓ ప్రభాకర్ రెడ్డి అంగంపల్లి ప్రభాకర్ రెడ్డి వెలిచెర్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు . అలాగే వీరి వెంట స్థానిక అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, తిప్పన నాగార్జున నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీమతి కసెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్ కళ్యాణ మండపంలో 9వ రోజు అమ్మవారు దుర్గాదేవిగా ప్రజలకు దర్శనం

**కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



దసరా నవరాత్రుల సందర్భంగా సప్తమి 9వ రోజున మంగళవారం, మహిషాసుర మర్ధిని దేవి అలంకారం శ్రీమతి కసిరెడ్డి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్ కమిటీ కళ్యాణ మండపం దేవస్థానంలో ప్రత్యేక అలంకారమే ఏర్పాటు చేయడమైనదని కళ్యాణమండపం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఈరోజు ప్రత్యేకంగా దుర్గాష్టమి సందర్భంగా 300 మంది మహిళల చేత లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేష్ శర్మ అర్చకత్వంలో దేవస్థానం ఉచితంగానే ఏర్పాటు చేయడమైనది తెలిపారు ప్రజలందరూ దుర్గాదేవిని దర్శించుకోవడానికి క్యూలు కట్టారని అమ్మవారిని దర్శించుకున్న వారికి సకల శుభాలు కలుగుతాయని ఆయన తెలిపారు అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు కసెట్టి కృష్ణమూర్తి కార్యదర్శి నారాయణ శ్రీనివాస్ కుమార్ కోశాధికారి సురేష్ గురు చరణ్ దాసు గుప్తా ఇచ్చిన మెట్ల సుబ్బరామయ్య ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# నాసిరకంగా బ్రిడ్జి పనులు నేర్రెలు బారి పగుళ్లు వచ్చిన బ్రిడ్జిని మట్టితో కప్పేసిన అధికారులు :- సిపిఐ

**ఆర్ అండ్ బి అధికారుల అవినీతిపై విచారణ జరపాలి::: సిపిఐ మండల కార్యదర్శి పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలోని చౌదరివారిపల్లె దగ్గర బ్రిడ్జి ని నాశిరకంగా నిర్మాణం చేశారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ తెలిపారు.
మంగళవారం చౌదరివారిపల్లి బ్రిడ్జిని సిపిఐ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలోని చౌదరివారిపల్లె నుండి అమగంపల్లి పోయే దారిలో బ్రిడ్జి కూలిపోయింది. దానికి ఆర్ అండ్ బి అధికారులు పైపులు వేసి నాసిరకమైన ఇసుక సిమెంటు ఉపయోగించి బ్రిడ్జి నీ నిర్మించడం జరిగింది. నిర్మించిన కొద్ది రోజుల్లోనే బ్రిడ్జి నేర్రెలుబారి పగుళ్లు రావడం జరిగింది. ఈ బ్రిడ్జి పైన అధిక లోడు గల వాహనాలు వెళ్ళవు. కేవలం చిన్నచిన్న వాహనాలు వెళ్తేనే బ్రిడ్జి ఈ విధంగా కూలిపోయిందంటే ఆర్ అండ్ బి అధికారులు ఎంత నాణ్యత గా నిర్మించారో తెలుస్తుందని ఆయన అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి 3 లక్షల 50 వేలకు పైగా బిల్లులు చూపారని ఇంత డబ్బులు ఎక్కడ ఖర్చు పెట్టారని ఆయన ప్రశ్నించారు. నాసిరకమైన పైపులు వేసి నిర్మించిన బ్రిడ్జిపై పగుళ్లు వచ్చి మొత్తం పెచ్చులూడి పోతున్నడంతో దానిపైన మట్టితోలి కప్పిపుచ్చడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన అన్నారు. ఆర్ అండ్ బి జిల్లా అధికారులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇంత నాసిరకమైన పనులు చేపించిన ఎఇ గారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బి అధికారులు ఇదే కాదు ఇలాంటివి బ్రహ్మంగారిమఠం మండలంలో చాలావరకు ఇలాగే పనులు చేశారని తక్షణమే జిల్లా అధికారులు విచారణ జరిపి సంబంధిత ఏఇ గారి పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన లు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సుజన్ కుమార్, సురేంద్ర, రమేష్ లు పాల్గొన్నారు

# దసరా ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని ఆహ్వానించిన ఆర్యవైశ్యులు



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ప్రొద్దుటూరు లోనీ మాజీ ఎమ్మెల్యే గారి నివాసంలో మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలసి బ్రహ్మంగారిమఠంలో జరిగే దసరా పండుగ ఉత్సవాల వేడుకలో కుటుంబ సమేతంగా పాల్గొనాలి అనిగౌరవనీయులు పెద్దలు,మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులుశ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారిని
కలసి మంగళవారం ఆహ్వానం పత్రికను అందచేశారు....

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మా పిర్యాదు తో R&B అధికారులు స్పందించారు అనడం సరికాదు:హుస్సేన్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కాశి నాయన మండలం ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు అద్వాన పరిస్థితిలో ఉండడంతో గత పది రోజుల క్రితం టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆర్ అండ్ బి మంత్రి తో చర్చించారని కాశినాయన టిడిపి కోఆర్డినేటర్ హుస్సేన్ తెలిపారు. ఈ విషయంపై సోమవారం ఉదయం 6 గంటల నుంచి పనులు ప్రారంభమైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు మా ఫిర్యాదుతో సమస్య పరిష్కారమైంది అనడం ఆశాస్పదంగా ఉందన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు నివేదిక రూపొందించి సోమవారం ఉదయం నుండి పనులు ప్రారంభించారు.. తమరు లేఖ రాస్తే పనులు ప్రారంభం అయ్యాయి అని ప్రచారాలు చేసుకోవడం సరికాదన్నారు. మధ్యాహ్నం ఫిర్యాదు చేస్తే సాయంత్రానికే పనులు ప్రారంభం అవుతాయా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

## నగరవణాన్ని సుందరీకరణ చేస్తాం: బద్వేలు టిడిపి ఇన్చార్జ్ రితీశ్ రెడ్డి


**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండల పరిధిలోని సెంచరీ బ్యానల్స్ లిమిటెడ్ కంపెనీ వద్ద ఉన్న నగరవణాన్ని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రితీశ్ రెడ్డి,డి ఫ్ ఓ వినిత్ కుమార్, ఆర్ డి ఓ చంద్ర మోహన్ లతో కలసి నగరవనం పెండింగ్ పనులను పరిశీలించారు.. నగరవణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే ప్రణాళికలను అధికారులు రితీశ్ రెడ్డికి వివరించారు. అతి త్వరలో అత్యంత వైభవంగా ఈ నగరవణాన్ని తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.. వారితోపాటు తాసిల్దార్, అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ పక్షిని(కలివిడి కోడి) గుర్తించడానికి రూ.50 కోట్ల ఖర్చు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




అంతరించిపోతున్న అత్యంత అరుదైన పక్షుల్లో కలివికోడి ఒకటి.ఇది తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో కనిపించింది.వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం కొండూరు సమీపంలోని చిట్టడవుల్లో వీటి ఉనికిని గుర్తించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.50 కోట్ల వరకు వెచ్చించాయి. 27 సెంటీమీటర్ల పొడవుండే ఈ పక్షిని ఇటీవల ఈ అభయారణ్యంలో పక్షి పరిశోధక బృందం సభ్యులు గుర్తించారు. ఈ పక్షి కూస్తే దాదాపు 200 మీటర్ల దూరం వినిపిస్తుంది. పగటిపూట నిద్ర, రాత్రి ఆహార సేకరణ వీటి లక్షణం.

## బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పరామర్శ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి తల్లి సుబ్బమ్మ మరణ వార్త తెలుసుకొని, బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కె విజయమ్మ తో కలసి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశాం. సానుభూతి తెలిసిన వారిలో బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్ రితేస్ రెడ్డి పలువురు తెలుగుదేశం నాయకులు ఉన్నారు

## తాడిపత్రిలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ...



**తాడిపత్రి సెప్టెంబర్ 30 (ఉదయం న్యూస్):**

తాడిపత్రి పట్టణంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో ఆర్థికంగా పేదరికంతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు దసరా పండుగ సందర్భంగా 35 మంది వృద్ధ మహిళలకు ఒక్కొక్కరికి 1350 చొప్పున 24 రకాల వస్తువులను కర్ణాటక బ్యాంకు మేనేజర్ మంజునాథ్ చేతుల మీదుగా ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వారు మంగళవారం నాడు నిరుపేదలకు పంపిణీ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పట్టణవాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ గౌరవాధ్యక్షుడు గుర్రప్ప, అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, గౌరవ సలహాదారు శ్రీరంగయ్య, కన్వీనర్ శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, చంద్రశేఖర్, కరుణాకర్, పెద్దయ్య, సుధాకర్, ఈ నరసయ్య, వీర భాస్కర్, జాఫర్, సూర్యనారాయణ రెడ్డి, మహిళా సభ్యులు అరుణశ్రీ, వెంకటలక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్యలకు ఘనంగా సన్మానం చేసిన పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడు- కంభం.మోహన్ గౌడ్

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**









పాములపాడు మండల బిసి సెల్ అధ్యక్షుడిగా వేంపెంట గ్రామానికి చెందిన కంభం.మోహన్ గౌడ్ ను ఎంపిక చేసినందుకు ఆయన, గ్రామ నాయకులతో కలిసి నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్-మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే-గిత్త.జయసూర్య, మరియు మండల కన్వీనర్-జి.రవీంద్రారెడ్డి లకు శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన కంభం.మోహన్ గౌడ్ మాట్లాడుతూ మొదటినుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి చేసినందుకు నాకు ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఐటీ %డ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నందికొట్కూరు నియోజవర్గం ఇంచార్జ్ గౌరు.వెంకట్ రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి లకు, పాములపాడు మండల నాయకులకు, వేంపెంట గ్రామ నాయకులకు, గ్రామ ప్రజలకు తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల నూతన బీసీ సెల్ అధ్యక్షుడు-కంభం.మోహన్ గౌడ్ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, పాములపాడు మండలం నాయకులు హరినాధ రెడ్డి, వేంపెంట గ్రామ నాయకులు సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు-విక్రమ్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు-సోముల నాయక్, ఆదిరెడ్డి, లేనిన్ బాబు, ధర్మావరం.మల్లేష్, శంకరాములు నాయక్, గంటా.మధు సుధాకర్, చాకలి.వెంకటసుబ్బయ్య, చిన్న దర్గయ్య, జనార్ధన్ నాయక్, నాగరాజు, రామసుబ్బయ్య, ఇస్కాల లింగస్వామి, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం






**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యులు, ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. మొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయని అన్నారు.

మొదటి విడతలో హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని 6మండలాలు, ఇల్లంతకుంట, జమ్మికుంట, హుజురాబాద్, శంకరపట్నం, వీణవంక, సైదాపూర్ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

రెండవ విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలాలు, చిగురుమామిడి, చొప్పదండి, గంగాధర, గన్నేరువరం, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూర్, రామడుగు, తిమ్మాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

మూడవ విడతలో కరీంనగర్ డివిజన్ పరిధిలోని మానకొండూర్ మండలం మినహా అన్ని మండలాలల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.నాలుగో విడతలో హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు సహా మానకొండూర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఉంటాయని అన్నారు. సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు.జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు.ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ స్టేడియం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరించారు.

అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, బిజెపి ప్రతినిధులు నాంపల్లి శ్రీనివాస్, బాస సత్యనారాయణ, వాసాల రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సిరాజ్ హుస్సేన్, మడుపు మోహన్, బిఆర్ఎస్ ప్రతినిధి సాతినేని శ్రీనివాస్, సిపిఐ,ఎం, ప్రతినిధి మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ ప్రతినిధి కే.మణికంఠ రెడ్డి, ఏఐఎంఐఎం ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బి.ఎస్.పి ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య పాల్గొన్నారు.

# ఆశాలు ఎంపిక సక్రమమేనా.....?

**ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.**

**ఉదయం న్యూస్ అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు న్యూస్**




:అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతంలో 124 ఆశ పోస్టులు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం అందరికీ తెలిసినదే, అయితే ఏ గ్రామంలో ఆశా పోస్టు ఖాళీగా ఉందో ఆ పరిధిలో ఆశ పోస్టులు ఖాళీలను నోటిఫికేషన్ ఇచ్చారు, ఆ గ్రామాలకు సంబంధించి నిరుద్యోగ మహిళలు చాలామంది ఆ గ్రామం పరిధిలో ఉన్న ఆసుపత్రి నందు అప్లికేషన్లు పెట్టుకోవడం జరిగింది. అయితే ఆ పరిధి డాక్టర్లు అభ్యర్థుల ఆశ పోస్ట్ కు సంబంధించిన విద్యార్హత మేరకు ఎంతమందైతే అంతమంది అప్లికేషన్ అభ్యర్థుల సర్టిఫికెట్లు ఆ ఆస్పత్రి పరిధి నుండి జిల్లా స్థాయి అధికారులకు అప్లికేషన్లు పంపించడం జరిగింది. కలెక్టర్ గారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగింది ఆ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలు సమాధానం చెప్పినటువంటి అభ్యర్థులు కాకుండా, కనీసం ప్రశ్నలకు సమాధానం చెప్పని వారిని ఎంపిక చేశారు.

ఉదాహరణకి జీకే వీధి మండలం సీలేరులో ఒక ఆదివాసేతర (బీసీ ఏ) మహిళకు పిలిచి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేశారని, అదేవిధంగా అనంతగిరి మండలం దంసరాయి గ్రామానికి చెందిన, ఒక మహిళ ఎంపీహెచ్డబ్ల్యూ, ఇంటర్మీడియట్ చదివి, ఇంటర్వ్యూలు అడిగిన ప్రశ్నలకు అన్ని సమాధానాలు చెప్పింది. ఆ మహిళకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి పిలవకుండా, ఆశ కార్యకర్తగా గా పనిచేస్తూ రిటైర్ అయిపోయిన వారి కోడలు ఓపెన్ టెన్త్ మహిళను సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి ఐటీడీఏకు పిలిచారని బాధిత మహిళా సంఘం నాయకులతో వాపోయింది. అదేవిధంగా లొంగుపర్తి ఆసుపత్రి కరవేసి గ్రామంలో కూడా ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలకు అన్ని సమాధానం చెప్పిన వారికి ఇవ్వకుండా గతంలో ఆశ కార్యకర్తగా పనిచేస్తూ రిటైర్ అయిపోయిన వారి కోడలకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ పిలిచారని, అలాంటప్పుడు నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వాలని బాధిత మహిళ సంఘ నాయకుల ముందు వాపోయింది.

ఆశా కార్యకర్త పోస్టులను పారదర్శకంగా జరగటం లేదని ఆశా కార్యకర్తలు పోస్టులకు పెట్టుకున్న అభ్యర్థులు తమ వద్ద ఫిర్యాదులు చేస్తున్నారని ఇదేగాని జరిగితే బాధిత మహిళలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసి ఉంటుందని వారు హెచ్చరించారు ఇప్పటికైనా అధికారులు ఆశ కార్యకర్త పోస్టులను పారదర్శకంగా చేసి అర్హత కలిగిన వారికే పోస్టులు ఇవ్వాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జి లక్ష్మి, బోయిన గంగమ్మ, మువ్వల లక్ష్మణరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక హోమాలు

**మహాదుర్గాదేవి గా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా 9వ రోజున శ్రీ మహాదుర్గా దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.మంగళవారం రోజున గిరిగెట్ల గ్రామంలోని బసవేశ్వర దేవాలయం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాలను మఠం గిరిబసవరాజు స్వామి ఆధ్వర్యంలో మఠం శంకర స్వామి,మఠం సతీష్ శర్మలు శ్రీ మహాదుర్గా దేవికు నూతన వస్త్రాలను ధరింపజేసి,ప్రత్యేక పూలతో అలంకరించి అమ్మవారుకు కుంకుమార్చ నలను నిర్వహించారు .అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు శ్రీ మహాదుర్గా దేవి ప్రసాదాన్ని వితరణ చేశారు.అనంతరం పంచభూతాల సాక్షిగా శ్రీ మహాదుర్గా దేవి మంత్రోచ్చారణతో భక్తులకు ప్రత్యేక హోమాలను నిర్వహించారు.అనంతరం వేద పండితులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారని వారు తెలియజేశారు.ఆసక్తిగల భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాలుపంచుకోవచ్చని వారు తెలియజేశారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,మంచి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హోమాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు మఠం శంకర స్వామి,సతీష్ శర్మ లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ తగ్గింపు పై విస్తృత ప్రచారం చేయాలి

**రాయచోటి, సెప్టెంబర్ 30:(ఉదయం ప్రతినిధి)**

సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరి లబ్ధిపై ప్రజల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో అమరావతి లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, ప్రధానమంత్రి కుసుం పథకంలో భాగంగా భూసేకరణ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వర్షపాతం, తదితర అంశాలపై అన్ని
జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం జూలై 2017 లో జీఎస్టీ అమలులోకి తీసుకొచ్చిన తర్వాత సెప్టెంబర్ 22, 2025 నుండి జీఎస్టీ స్లాబులను కేవలం రెండు స్లాబులకు తగ్గించిందని, దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 8 వేల కోట్ల రూపాయల ఆదాయం తగ్గుతుందని అయితే ఈ నగదు ప్రజల చేతుల్లోకి వెళుతుందన్నారు. జిఎస్టి సంస్కరణలు 2.0 కార్యక్రమానికి విస్తృత ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ఈనెల 25 నుండి అక్టోబర్ 19 వరకు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసేలా అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నాలుగు వారాలు నిర్వహించబడుతుందని ఒక్కొక్క వారంలో వివిధ అంశాలను ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు అక్టోబర్ 19న కమ్యూనిటీ దీపావళి జరుపుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రజలకు చేరువయ్యేలా వివిధ కార్యక్రమాలను చేయాలన్నారు. ప్రధానమంత్రి కుసుం కార్యక్రమం పై సమీక్షిస్తూ జిల్లాలలో ఈ కార్యక్రమానికి సంబంధించి భూసేకరణ లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రాబోయే కొన్ని రోజులపాటు రాష్ట్రంలో వర్షపాతంపై సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్ లందరూ వర్షపాతం ఎక్కువగా నమోదయ్య చోట్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రో యాక్టివ్ గా చర్యలు చేపట్టాలని ఉండాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయ సేకరణ పై సమీక్షిస్తూ మహిళలపై నేరాలు జరగకుండా చూడాలని, పోలీసు సిబ్బంది ప్రజలకు




అందుబాటులో ఉండాలని, మాదకద్రవ్యాల వాడకాన్ని సమూలంగా నిర్మూలించాలని, అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహించాలని, మునిసిపల్ సేవలు ప్రజలందరికీ చేరువయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూజిల్లాలోని ప్రజలందరికీ జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల ప్రజలకు చేకూరే లబ్ధిపై ఈనెల 25 నుండి అక్టోబర్ 19 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా మున్సిపల్ సేవలు, పోలీసు సేవలు జరగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ నియామకంలో అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొంది మెగా డిఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ మరియు ఎస్జీటీలుగా నియామక పత్రాలు పొందిన వారిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా నియామకం అవ్వడం వారు చేసిన కష్టానికి ఫలితం అని అంతేకాకుండా ఒక బాధ్యత అని విద్యార్థిని విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని వారికి సూచించారు. స్కూల్ అసిస్టెంట్ గా నియామకమైన సజ్జద్ మహమ్మద్, ఎస్ జి టి గా నియామకమైన శివాజీ లకు మెగా డీఎస్సీ నియామక పత్రాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లుగా మరియు ఆరుగురు ఎస్జీటీలుగా నియామకం అయ్యారని పేర్కొన్నారు.పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులుగాలివీడు మండలం గోరం చెరువు గ్రామానికి చెందిన అన్నయ్య తాను గోకుల్ షెడ్ కట్టించాలని కొంత నగదు ప్రభుత్వం వారు ఇచ్చారని మిగిలిన మొత్తం నగదును తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.రాయచోటి మండలం చెన్న ముక్క పల్లి గ్రామానికి చెందిన సుకన్య తనకు ఎన్టీఆర్ హౌసింగ్ ఇంటి పథకం కింద స్థలము మంజూరైనది గాని ఇల్లు కట్టుకోవడానికి నగదు అందడం లేదని తనకు ఇల్లు కట్టుకోవడానికి నగదు అందేలా చూడగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.గాలివీడు మండలం నూలివీడు గ్రామానికి చెందిన కాంతమ్మ తన భర్త చనిపోయాడని కుటుంబ పోషణ కష్టంగా ఉందని తనకు పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయాలి..!

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ 75 వేల రూపాయలు రైతుబంధు బాకీ పడింది.కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు బాకీ పడ్డ 44 వేల ఇచ్చి ఓట్లు అడగాలి.ఊరూరా బెల్టు షాపులు మైక్రోబ్రూవరీలు పెట్టి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్ తొమ్మిదేళ్లలో 20,000 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ డబ్బు చెల్లించాడు.ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఒక రూపాయి చెల్లించని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం.కేసీఆర్ కిట్టు బందు, న్యూట్రిషన్ కిట్టు బందు, రైతుబంధు బందు, కళ్యాణ లక్ష్మి బందు, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ బందు, చివరికి కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డిజిల్ బంద్.గ్యారంటీలకు టాటా చెప్పిండు లంక బిందెలకు వేట పట్టిండు రేవంత్ రెడ్డి.
సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు.
హరీష్ రావు కామెంట్స్:కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది, ఒక్కొక్క రైతుకు ఎంత బాగి పడింది, ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం.
వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. నేడు సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ




పడిందో వివరించాలి. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి.
రైతుబంధు ఇప్పుడైతే 10000 మేము వస్తే 15000 ఇస్తామన్నారు.పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు.
ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ 75 వేల రూపాయలు రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా?కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదు. పెద్ద పెద్ద రైతులకు మాత్రమే కేసీఆర్ రైతు బంధు ఇస్తున్నారు అని అన్నీ అబద్దాలే అన్నాడు. మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడు. రాష్ట్రంలో సీలింగ్ ఉంది. 54 ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి ఉండదు. 25 ఎకరాల మీద ఎంతమందికి తెలంగాణలో భూమి ఉంది అని లెక్క తీస్తే మూడు శాతం మాత్రమే ఉన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాల లోపే ఉన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది.
200 ఉన్న పెన్షన్ ని కేసీఆర్ 2000 చేసిండు. పదంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఇవ్వలేదు.అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు,ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి 44వేల రూపాయలు బాకీ పడిండు. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలి. అంతా మోసం. గాంధీల మాట చెప్పి సంతకాలు పెట్టి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికి పంచిన్రు.
ఒక దిక్కు రేవంత్ రెడ్డి సంతకం, మరోదిక్కు భట్టి విక్రమార్క సంతకం పెట్టి గ్యారంటీ పేపర్లు పంచిర్రు.
100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్ లైనా ఊసే లేదు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగుతారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు.రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద 2,500 ఇస్తామన్నారు.
మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా?ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుంది.
యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట.

# కలెక్టర్‌ను కలిసిన కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం

**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 30 :**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ని జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు మరియు నరసరావుపేట నియోజకవర్గం మరియు పట్టణ, మండల కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల తో జిల్లా అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు, జిల్లాలో పలు మండలాల్లో, గ్రామాల్లో కుమ్మర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి,1076 జీవో గురించి, కుండలు, ఇటుక తయారు చేసుకునే వారికి మట్టి సరిగా అందక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాల్లో



కుల వృత్తి చేసుకునే వారికీ చెరువు భూముల్లో ఉండే బంకమట్టిని సంవత్సరానికి కనీసం పది ట్రక్కులు ఇప్పించే విధంగా చూడాలని కోరారు. జిల్లా కీ ప్రధాన నగరమైన నరసరావుపేట పట్టణంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంభ విగ్రహాన్ని లేదా ప్రథమంద్రపాలకుడు శాలివాహన శకపురుషుడు శాలివాహన చక్రవర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా స్థలం కేటాయించాలని కోరారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల సానుకూలంగా స్పందించి శాలివాహన చక్రవర్తి, మొల్లమాంబ విగ్రహలు ఏర్పాటు చేయడానికి పర్మిషన్ ఇప్పించే విధంగా చేస్తానని, మీకు ఏ సమస్య వచ్చినా తమను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నరేంద్రవరపు దుర్గా గణేష్, నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు తొర్లికొండ రామారావు, ప్రధాన కార్యదర్శి రాజవరపు శివరావు, నరసరావుపేట పట్టణ అధ్యక్షులు పోలూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దమ్మాలపాటి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బెజ్జంకి వెంకటేష్, కుమ్మర శాలివాహన సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ని శాలువాతో సత్కరించారు.

# పిసి రాయలు ఆధ్వర్యంలో ఘనంగా రాజశ్రీ బిర్లా పుట్టినరోజు వేడుకలు

**తిరుపతి జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్**

పద్మభూషణ్ రాజశ్రీ బిర్లా పుట్టినరోజులుపురస్కరించుకొని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ పిసి రాయల్ మాట్లాడుతూ ఆదిత్య బిర్లా గ్రూప్ వ్యవస్థకు డైరెక్టర్లు ఉన్న రాజశ్రీ పేదలకు విద్య వైద్యాన్ని దగ్గర చేసేందుకు కొట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్నారు. కుమార మంగళం బిర్లా చైర్మన్గా ఉన్న ఆదిత్య బిర్లా సంస్థ 48 దేశాలలో 60 శాతానికి మించి వ్యాపారాలు సాగిస్తుందన్నారు. ఆ సంస్థలో సుమారు రెండు లక్షల మంది పైగా ఉద్యోగులకు ఉ పాధి కల్పిస్తున్నారని తెలిపారు. పారిశ్రామికులైన బిర్లా కుటుంబం కోట్లాది రూపాయల వెచ్చించి నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత సేవా కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సుమారు 1000 మందికి పైగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, సామంచి శ్రీనివాస్, బండి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ పై ఉక్కుపాదం: సజ్జనార్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ నూతన పోలీసు కమిషనర్గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డ్రగ్స్పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రగ్స్. దీనిపై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.

# ఆదివాసి సంస్కృతి కలలను కాపాడండి

**రాష్ట్ర చైర్మన్ వంపూరి గంగులయ్య గారికి గోమంగి మండల సాధన సమితి నాయకులు విజ్ఞప్తి**

**ఉదయం న్యూస్ అల్లూరి**



సీతారామరాజు జిల్లా పాడేరు న్యూస్:ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా పాడేరు లో వచ్చిన డాక్టర్ వంపూరి గంగులయ్య గారికి గోమంగి మండల సాధన సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా దుస్సాలువ తో సన్మానించి, బొకేయి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు (మాజీ ఎంపీపీ ) చల్లంగి ఉమామహేశ్వరరావు, మాట్లాడుతూ గోమంగి మండలం ఏర్పాటు కు తమ వంతు కృషి చేయాలని, మీరు ఉద్యమాలు చేసే సమయంలో ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు అన్ని తెలుసు అని, గోమంగి మండలం ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోమంగి మండల సాధన సమితి సలహాదారులు కొండలరావు, సాధన సమితి ఉపాధ్యక్షులు ( ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య) జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ. గోమంగి సర్పంచ్ కొర్ర సత్తిబాబు, గంపరాయి రవి వర్మ, చల్లంగి నరసింహారావు, మెడికల్ అండ్ హెల్త్ జిల్లా అధ్యక్షుడు శెట్టి నాగరాజు, కర్జ వై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లకు హెూంమంత్రి అనిత క్లాస్.?

**విజయనగరం జిల్లా, ఉదయం న్యూస్**



విజయనగరం జిల్లాలో పర్యటించిన హెూంమంత్రి వంగలపూడి అనిత.
విజయనగరం జిల్లా చింతలవలసలోని 5వ బెటాలియన్ సమీపంలో ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లను హెూంమంత్రి వంగలపూడి అనిత గమనించారు.తన కాన్వాయ్‌ను అక్కడే ఆపించి, మైనర్లను సుతిమెత్తగా మందలించారు. వాహనాలను చట్ట విరుద్ధంగా మైనర్లకు ఇవ్వడం నేరమని గుర్తు చేసిన హెూంమంత్రి, ఈ ఘటనను తల్లిదండ్రులకు తెలియజేయాలంటూ పోలీసులు ఆదేశించారు.ఈ సందర్భంలో హెూంమంత్రి అనిత మాట్లాడుతూ. వాహనాలను నడిపే వయస్సు రాకముందే పిల్లలకు స్కూటీలు, బైకులు ఇవ్వడం వల్ల వారు తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారన్నారు. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు, సమాజంలోని రహదారి భద్రతకు ముప్పుగా మారుతుందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో చట్ట నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆమె సూచించారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన

**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 30 :**



నరసరావుపేట లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మెడికల్ కాలేజ్ ని ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పి ఎస్ సి మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా
పల్నాడు జిల్లా లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పల్నాడు జిల్లా వైయస్.ఆర్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం పట్టణంలోని మల్లమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తోపాటు జిల్లాలో వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, ఎస్సీ నాయకులు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయ జ్యోతి ఫిర్యాదుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ .

**జాయింట్ కలెక్టర్ జోక్యంతో పనులు ప్రారంభించిన ఆర్ అండ్ బి అధికారులు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





DISTRICT CONGRESS COMMITTEE
Smt. N.D. VIJAYA JYOTHI
President

కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి ఫిర్యాదు మేరకు కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ వెంటనే స్పందించి ఓబులాపురం నుండి వరికుంట్ల రోడ్డు మరమ్మత్తు పనులు సోమవారం ప్రారంభించారు వివరాల్లోకి వెళితే ఈనెల 24-9-2025వ తేదీన కాశి నాయన మండలం నరసాపురం లో ఓటు చోరీ కార్యక్రమానికి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి హాజరయ్యారు ఆ సందర్భంగా కొంతమంది పత్రికా విలేకరులు బాబు హుస్సేన్, పుల్లూరు భాష, సాల్మన్, బాలయ్య, కమల్, భాస్కర్, శ్రీకాంత్ మరి కొంత మంది ప్రజలు విజయ జ్యోతి గారి కి ఓబులాపురం టు వరికుంట్ల రోడ్డు అధ్వానంగా ఉందని ఆమె దృష్టికి తెచ్చారు ఆమె వెంటనే స్పందించి కలెక్టర్ గారికి లెటర్ రూపంలో అందజేశారు దానిపై ఈరోజు అనగా సోమవారం కడపలోని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు ఫిర్యాదు చేయగా ఆమె వెంటనే స్పందించి పనులు మొదలు పెట్టేలా చేశారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ కు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి విజయ జ్యోతి కి కృతజ్ఞతలు తెలిపారు

# ఇలా చేస్తే తగ్గుతుంది..!



కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.


చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ట్రశీబశ్రీనవతీ ఞఖఱఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి. కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో



నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదూ వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి



మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి..

మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కువసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.



మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.



మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.


మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శు భ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# చలికాలంలో వెల్లుల్లి తింటే..



చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.

జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళు, కూరల్లో కలపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.

శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించడంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాలను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

# ముఖం మెరుస్తుందట..



ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.

మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.





పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



# ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ఫ్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బెర్రీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.






ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.



వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.



ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

# జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు..!

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, అశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.



ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దుర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వ్యూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.



కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.

షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.

కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.



# డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్..

న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరపున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరపున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

# 'సంక్రాంతి' కోసం వేషాలు!

ప్రస్తుత కాలంలో సినిమాలను మంచి కంటెంట్‌తో తీయడం ఎంత ముఖ్యమో దాన్ని ప్రేక్షకుల్లోకి తీసుకు వెళ్లడం కూడా అంతే ముఖ్యం. ఎంత మంచి సినిమా తీసినా సరైన రీతిలో ప్రమోషన్ చేయలేకపోతే ఫలితం తిరగబడుతుంది. యావరేజ్ సినిమాలు భారీ పబ్లిసిటీ స్టంట్స్‌తో భారీ వసూళ్లు సొంతం చేసుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే ఈమధ్య కాలంలో ఎక్కువగా ఫిల్మ్ మేకర్స్ ప్రమోషన్స్ విషయంలో దృష్టి పెడుతున్నారు. ఈ విషయంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎప్పుడూ ముందే ఉంటారు.

2025 సంక్రాంతికి రాబోతున్న మూడు సినిమాల్లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి ఎక్కువ బజ్ క్రియేట్ అయ్యింది అనడంలో సందేహం లేదు. ఎందుకంటే గత రెండు మూడు వారాలుగా దర్శకుడు అనిల్ రావిపూడి చేస్తున్న హడావుడి అలా ఉంది. పాటల విడుదల కోసం ప్రత్యేక వీడియోలు, తర్వాత వాటికి సంబంధించిన ప్రమోషన్, టైటిల్‌పై ఫన్నీ స్కిట్స్, స్టేజ్ షోలు, ఈవెంట్స్, మీడియా సమావేశాలు ఇలా వరుసగా ప్రమోషన్స్ ప్లాన్ చేశారు. దీంతో సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై అంచనాలు పెరిగాయి. అనిల్ రావిపూడి చేస్తున్న ప్రమోషన్ జిమ్మిక్కుల వల్ల గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ కంటే ఎక్కువ బజ్ ఈ సినిమాకే క్రియేట్ అయింది. వెంకటేష్‌ను మళ్లీ పాత సినిమాల్లో మాదిరిగా, ఫ్యామిలీ హీరోగా ఈ సినిమాలో చూడబోతున్నామని మొదటి నుంచి అనిల్ చెబుతున్నారు. సినిమా మొదటి ప్రెస్ మీట్‌లో పాత్రలను పరిచయం చేయడం, ఆ పాత్రలు స్టేజ్ మీద సైతం యాక్టింగ్ చేయడం వంటి పబ్లిసిటీ స్టంట్స్ మొదలుకుని విడుదల ముందు ప్రత్యేక ఇంటర్వ్యూల్లో విభిన్న గెటప్స్‌లో కనిపించడం వరకు ప్రతి ఒక్కటీ సినిమాను జనాల్లోకి విపరీతంగా తీసుకు వెళ్లేలా చేస్తున్నాయి.

సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషన్‌లో భాగంగా వెంకటేష్‌తో పాటు దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్ ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిలు ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆ ఇంటర్వ్యూలో వెంకటేష్ సూపర్ హిట్ సినిమాల్లోని పాత్రలతో అనిల్ రావిపూడి, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిలు కనిపించబోతున్నారు. అనిల్ రావిపూడి జయం మనదేరా సినిమాలోని మహాదేవ నాయుడుగా, చంటి సినిమాలోని చంటి పాత్రతో ఐశ్వర్య రాజేష్, బొబ్బిలి రాజాగా మీనాక్షి చౌదరిలు ఇంటర్వ్యూకు హాజరు అయ్యారు. ఇక హైలెట్ విషయం ఏంటంటే నిర్మాత దిల్ రాజు.. ఘర్షణలో డీసీపీ రామచందర్ గెటప్‌లో సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ప్రోమోలు బాగా వైరల్ అవుతున్నాయి. సినిమాని ఇంతగా ప్రమోట్ చేయడం కేవలం అనిల్ రావిపూడికే చెల్లింది అంటూ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

సంక్రాంతి కానుకగా సంక్రాంతికి వస్తున్నాం అంటూ టైటిల్‌ను పెట్టినప్పటి నుంచి ఏదో ఒకరకంగా సినిమాను వార్తల్లో ఉంచడంతో పాటు, సినిమాపై హైప్ క్రియేట్ అయ్యే విధంగా ఆయన ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. కథ క్లైమాక్స్‌కి వచ్చింది అన్నట్లు ఇప్పుడు విడుదల ముందు అనిల్ రావిపూడి క్రియేటివిటీ పీక్స్‌కి చేరింది. ఆయన ప్రమోషన్స్ సినిమాలో ఎంతటి వినోదాన్ని అందించబోతున్నామో తెలియజేయడంతో పాటు సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగించేలా చేస్తున్నారు. ట్రైలర్ విడుదల తర్వాత మరింతగా అంచనాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. భీమ్స్ అందించిన మూడు పాటలు ఇప్పటికే వచ్చాయి. మూడు పాటలకు మంచి స్పందన దక్కింది. ముఖ్యంగా వెంకటేష్ పాడిన పాట బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుందని యూనిట్ సభ్యులు నమ్మకంగా ఉన్నారు.



# అన్‌స్టాపబుల్ సెట్‌లో రామ్ చరణ్ సందడి..



నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే' ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే' ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా షో షూటింగ్‌లో రామ్ చరణ్ పాల్గొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్ తో ఇండస్ట్రీకి గ్రాండ్ సక్సెస్ ఇవ్వబోతున్నాం' అంటూ బాలకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి, వెంకటేశ్ తదితరులు వచ్చి సందడి చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు వంటి వారు కూడా పాల్గొని వారి సినిమా ప్రమోషన్ చేశారు. ఇప్పుడు చరణ్ సందడి చేయబోతున్నారు. ఇది తెలుసుకున్న మెగా అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే.

ఇక, నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.






# సమంతకు థ్యాంక్స్ చెప్పిన కీర్తి సురేశ

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. 'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది.తనవల్లే ఆ అవకాశం వచ్చిందంటూ.. సమంతకు థ్యాంక్స్ చెప్పిన కీర్తి సురేశ్ వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది.

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది.



# మరో వివాదంలో ఇరుక్కున్న మంచు ఫ్యామిలీ..

మంచు ఫ్యామిలీ మరో వివాదంలో చిక్కుకుంది. మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య జరిగిన ఆస్తి వివాదం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంచలనం సృష్టించాయి. ఆ విషయాలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్నాయనగా.. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో ఇరుక్కుంది. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో చిక్కుకుంది. మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య జరిగిన ఆస్తి వివాదం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంచలనం సృష్టించాయి. ఆ విషయాలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతు న్నాయనగా.. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో ఇరుక్కుంది. మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను వేటాడటం ఇప్పుడు వైరల్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని అటవీ ప్రాంతంలో మంచు విష్ణు మేనేజర్ కిరణ్ చిట్ట అడవి పందులను వేటాడాడు. వేటాడిన అడవి పందిని ఎలక్ట్రీషియన్ దేవేంద్ర ప్రసాద్ బంధించి తీసుకొచ్చాడు. అడవి పందిని వేటాడి తీసుకెళ్లినట్లు మేనేజర్ కిరణ్, ఎలక్ట్రీషియన్ ప్రసాద్‌పై ఇప్పటికే పలు ఆరోపణలు వచ్చాయని మంచు మనోజ్ తెలిపారు.ర్యలను తప్పుబడుతూ పలుమార్లు అభ్యంతరాలు కూడా వ్యక్తం చేశానని చెప్పారు. అయినప్పటికీ వారిద్దరూ పట్టించుకోకుం డా ఇలాగే చేశారని చెప్పారు. ఇదిలా ఉంటే మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను బంధించి తీసుకెళ్తున్న వీడియోలు ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.



# జాన్వీ కపూర్ రివ్యూ

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్ నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన అమరన్ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు.

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్ నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు.

ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,